క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ



తెయూ(డిచ్‌పల్లి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను అమలు చేయాలని, 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే మహాసభకు సంబంధించిన పోస్టర్లను తెయూలో బీసీ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వంపై కదం తొక్కడానికి ఏర్పాటు చేసిన బీసీ మహాజన సభను విజయవంతం చేయాలని నాయకులు సతీశ్, హరీశ్, సంతోష్, రమేశ్ కోరారు. కార్యక్రమంలో సంగమేశ్, పురుషోత్తం, రాహుల్, రాజేశ్, రాకేశ్, నాగేంద్ర, శివకుమార్, నాగసాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఫ్లెక్సీ చించివేత



జక్రాన్‌పల్లి: మండలంలోని కేశ్‌పల్లిలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని మాల యువజన సంఘం సభ్యుడు రాజేందర్ తెలిపారు. డిసెంబర్‌లో మాల యువజన సంఘం ప్రారంభోత్సవం కోసం ఫ్లెక్సీని ప్రధాన కూడలిలో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కాగా బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అంబేడ్కర్ ఫ్లెక్సీని చించివేశారని అన్నారు. ఫ్లెక్సీని చించివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



ధర్పల్లి: మండల కేంద్రంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ బుధవారం అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులపై అధికారుల నిఘా ఉండాలి



నిజామాబాద్ సిటీ: ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లు, ఎక్స్‌రే సెంటర్లను అధికారులు సీజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై అధికారుల అజమాయిషీ ఉండటంలేదన్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారిపోయిందన్నారు. వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు, రాధా, బాలాజీ, రఫీక్, కిషన్, సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ రఫీయొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బోధన్: ఉమ్మడి రాష్ట్ర దివంగత సీఎం నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) అభిమాన సంఘం బోధన్ శాఖ నూతన కమిటీ బుధవారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా పల్లెంపాటి శివ నారాయణ, ఉపాధ్యక్షులుగా సాంబిరెడ్డి, కోట గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి గాంధీ, సహాయ కార్యదర్శులుగా యేశాల రవీందర్, బి కృష్ణారెడ్డి, కోశాధికారిగా కృష్ణ మోహన్, కార్యవర్గ సభ్యులుగా పామేశ్వర్‌రావు, పాండురంగారెడ్డి, బాల్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, బాలస్వామి, సూరిబాబు, రామారావు, రావెళ్ల శ్రీనివాస్, ఎం పెద్ద బ్రహ్మయ్య, సుధాకర్, పావులూరి వెంకటేశ్వర్‌రావు, సలహాదారులుగా ఎం అమర్‌నాథ్‌బాబు, తూము శరత్‌రెడ్డి, రాజేశ్వర్ పటేల్ ఎన్నికయ్యారు.

9న రైతు డిమాండ్ డే

బోధన్: రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏఐయూకేఎస్ జాతీయ కమిటీ ఈ నెల 9న రైతు డిమాండ్ డే పేరిట ఆందోళనకు పిలుపు నిచ్చిందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ అన్నారు. దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నీలకంఠేశ్వర ఆలయంలో క్యూ లైన్‌లో నిల్చున్న భక్తులు



మోపాల్‌లోని ఇందూరు తిరుమలలో..

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



జెండా బాలాజీ ఆలయంలో భక్తుల సందడి





సాక్షి నెట్‌వర్క్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలు ఆలయాల్లో బుధవా రం ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర, శంభులింగేశ్వర, ఉత్తర తిరుమల, అయ్యప్ప, సిద్ధివినాయక, మహాగణపతి ఆలయాలతోపాటు జానకంపేట లక్ష్మీనరసింహ స్వామి, మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ఉన్న ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి, బోర్గాం(పి)లోని లక్ష్మీగణపతి ఆలయం, సుబ్రమణ్యస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

మౌలిక వసతులు కరువు

- సౌకర్యాలకు నోచుకోని ఇందిరమ్మ కాలనీలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు



కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు



సిర్నాపల్లిలోని ఇందిరమ్మ కాలనీ



నల్లవెల్లిలోని ఇందిరమ్మ కాలనీలో పెరిగిన పిచ్చి మొక్కలు

ఇందల్వాయి: నిరుపేద ప్రజలకు పక్కా ఇళ్ల నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో 2006లో నాటి వైఎస్ఆర్ ప్రభుత్వం భూములను సేకరించి ఇందిరమ్మ కాలనీలను ఏర్పాటు చేసి ఉచిత ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో పాటు, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందించింది. దీంతో చాలా మంది పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకున్నారు. ఇందల్వాయి మండంలోని నల్లవెల్లి, సిర్నాపల్లి గ్రామాల్లో ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీల్లో ఇప్పటి వరకు సీసీరోడ్లు, డ్రెయినేజీలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలు ఇళ్లు కట్టుకుంటే రూ. ఐదు లక్షల ఆర్థికసాయం అందించడం బాగానే ఉన్నా ఇదివరకే నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై నిర్లక్ష్యం వహించడం సరికాదని ఇందిరమ్మ కాలనీవాసులు విమర్శిస్తున్నారు.

ఏళ్ల తరబడి సమస్యలతో..

నల్లవెల్లిలో 90 మంది, సిర్నాపల్లిలో 80 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ కాలనీల్లో స్థలాలు మంజూరు చేశారు. అందులో చాలా మంది ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టక పోవడం, చాలా మందికి ఇళ్లకు ఇంటి నంబర్లు లేకపోవడం, వీధి దీపాల నిర్వహణ సరిగా లేకపోవడం, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించకపోవడం వంటి సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిదులకు పలుమార్లు వినతిపత్రాలు అందించినా సమస్యలు పరిష్కారం కావడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డ్రెయినేజీలు లేవు



సిర్నాపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో డ్రెయినేజీలు లేవు. దీంతో మురుగు రోడ్లపై నిలవడంతో ఇబ్బందులు పడుతున్నాం. సీసీ రోడ్లు లేక వర్షాకాలం కాలనీ మొత్తం బురదమయంగా మారుతోంది. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి. – శోభ, సిర్నాపల్లి

పదేళ్లకు పైగా ఉంటున్నాం

పదేళ్లకు పైగా ఇందిరమ్మ కాలనీలో ఇళ్లు కట్టుకొని నివాసం ఉంటున్నాం. ఇప్పటి వరకు మా కాలనీలో ఎలాంటి సౌకర్యాలు లేవు. చాలాసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చాం. అయినా ఎలాంటి స్పందన లేదు. కాంగ్రెస్ హయాంలో ఇళ్లు ఇచ్చారు. మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే సమస్యలు తీరుతాయనే ఆశతో ఉన్నాం. – సంబరి పెద్ద గంగారాం, నల్లవెల్లి

యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవసరం



చెక్కును సిద్ధయ్యకు అందజేస్తున్న రామచంద్రారెడ్డి

నిజామాబాద్‌నాగారం: యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవసరమని ప్రముఖ ఎన్నారై రామ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోముల రామచంద్రారెడ్డి అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని మారుతినగర్‌లో ఉన్న స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను దివ్యాంగ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ప్రముఖ ఎన్నారై నోముల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. దివ్యాంగుల వయో మానసిక దివ్యాంగుల ఉన్నతి కోసం తనవంతు బాధ్యతగా వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందించినట్లు తెలిపారు. వృత్తి శిక్షణా కేంద్రాన్ని స్నేహ సొసైటీలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మానసిక దివ్యాంగులు యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్థికసాయం చెక్కును సొసైటీ కార్యదర్శికి అందజేశారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్ సిద్ధయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ కిరణ్మయి, ట్రస్ట్ కార్యదర్శి వాసు గౌడ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



పెర్కిట్: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ అన్నారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో బుధవా రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు పె ట్టుబడి సాయాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచడం సంతోషకరమన్నారు. అలాగే భారతదేశంలో రెండు కోట్ల ఇళ్ల నిర్మాణం చేయాలని ప్రధాని కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. దీంతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రోడ్లు, సీసీ డ్రైనేజీలు, వైకుంఠధామాలు, స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్లు, చెట్ల పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో పాటు నిరుపేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు బండి శ్రీహరి, డీసీ ముత్తెన్న, శెట్పల్లి ముత్తెన్న, సందుల ముత్తెన్న, కె ముత్తెన్న, కొడా నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు



జక్రాన్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ అనంత్‌రెడ్డి



పడకల్‌లో 1996-97 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం పలు చోట్ల కేక్‌లు కట్ చేసి సంబురాలు చేపట్టారు. చిన్నారులు డీజేను ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, యువకులు కేక్‌లు కట్ చేశారు.



పొద్దుటూరి అపార్ట్‌మెంట్‌లో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

ఘనంగా అయ్యప్ప పడిపూజ



బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజను గురుస్వామి రమణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పమాలధారణ స్వాములు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పండితుడు గణేశ్ మహరాజ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జీవోను వెంటనే విడుదల చేయాలి



సమ్మె చేస్తున్న హమాలీలు, స్వీపర్లు

సుభాష్‌నగర్: ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్ల సమ్మెను ఓమయ్య ప్రారంభించారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో గత అనేక ఏళ్లుగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీలు స్వీపర్లకు సంబంధించిన రేట్ల ఒప్పందం కార్పొరేషన్ రాష్ట్ర కమిషనర్, సివిల్ సప్లై మినిస్టర్‌లతో చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్మికుల గత ఒప్పందం 2023డిసెంబర్31తో ముగిసిందని, జనవరి 1 2024 తో నూతన ఒప్పందం అమల్లోకి రావాల్సినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. సమస్యల పరిష్కారానికి బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా, నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం దిగొచ్చి ఒప్పందం చేసుకున్న జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి చక్రపాణి, పవన్, దేవేందర్, కైసర్, నాగరాజ్, జావీద్, రాజు, వాజిద్, చంద్రమ్మ, సాయిలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న హమాలీలు

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ హమాలీస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సమస్యలు పరిష్కరించలంటూ ఏఐటీయూసీ నాయకులు సమ్మె చేపట్టారు. ఏఐటీయుసీ నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల రేట్ల ఒప్పందం జీవోను విడుదల చేయాలని, క్వింటాలుకు రూ. 26 నుంచి రూ. 29కు పెరిగిన రేట్లను అమలు చేయాలన్నారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసనలో ఏఐటీయుసీ నాయకులు పాల్గొన్నారు.


న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఉద్యోగుల సంఘం నాయకులు

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, భూపేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగులతో జరిపిన చర్చల్లో ఆర్థికపరమైన అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడంపై సమగ్ర శిక్ష ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరికృష్ణ, మరిపెల్లి భూపతిఅశోక్, సత్యానంద్, రమేశ్, గంగాధర్, మల్లేశ్, సాయన్న, ఆనందం, గంగాధర్, జనార్దన్, భోజన్న, రాజారాం, శంకర్, వెంకటరమణ, గంగప్రసాద్, శ్రీనివాస్, ముత్యంరెడ్డి, రఘు, భోజన, రాజేశ్వర్, జయసాగర్, శారదా గోనె పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని శివాజీనగర్‌లో వివేకానంద సభ్యులు పరమహంస రామకృష్ణ, శారదమాతా, వివేకానందులకు ప్రత్యేక పూజలు చేశారు. రామకృష్ణ రచించిన భజనలు, కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో సముద్రాల మధుసూదనచార్య, శ్రీనివాసచార్య, మధురశ్రీత, అర్జున్, గిరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,200	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	73,075	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60	– సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మాక్స్ (తెలుగు)-10.20,10.40; సై (తెలుగు)-12.55; మార్కో(తెలుగు)-4.05; పుష్ప-2(తెలుగు)-6.55
- స్క్రీన్-2: ముఫాసా(తెలుగు)3డీ-10.35; మాక్స్(తెలుగు)-1.05; మార్కో(తెలుగు)-7.40,10.35
- స్క్రీన్-3: పుష్ప-2(తెలుగు)-1.05,9.50; ముఫాసా(తెలుగు)3డీ- 5.00,7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: పుష్ప-2(తెలుగు)-10.20,2.45; మార్కో(తెలుగు)-7.10; ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
- స్క్రీన్-2: ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30; పుష్ప-2 (హిందీ)- 10.20
- స్క్రీన్-3: మార్కో(తెలుగు)- 11.05; పుష్ప-2(హిందీ)-2.10; పుష్ప-2(తెలుగు)-6.15; బేబిజాన్(హిందీ)-10.40
- స్క్రీన్-4: క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55; క్రావెన్ ది హంటర్(ఇంగ్లీష్)-5.00; మార్కో(తెలుగు)-1.55, 10.50

- లలితామహల్: యుఐ(తెలుగు)-11.15, 2.15; విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
- దేవి: ముఫాసా(2డీ తెలుగు)
- నటరాజ్: మ్యాక్స్(తెలుగు)-2.00,9.00; క్రావెన్ ది హంటర్- 11.00,6.00
- విజయ్: పుష్ప-2 (తెలుగు)